## నేడు రామాయంపేటలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి2 ప్రభాతవార్త:** నేడు రామాయంపేటలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ ఆదివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రామాయంపేటలోని స్వామి వివేకానంద ఆవాస విద్యాలయంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తపస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కానుగంటి హన్మంతరావు, నవాత్ సురేష్, ప్రభారి శ్రీ కాచం రమేష్ జీ, ఏబీఆర్ఎస్ఎం ప్రబారి, సూరం విష్ణువర్ధన్‌రెడ్డి, పాలేటి వెంకట్రావు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, పదాధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల మీద రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ తీర్మాణాలు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆథిత్యానికి మెదక్ జిల్లాకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లాలోని తపస్ కార్యకర్తలు అందరూ కృషి చచేయాలని వారు కోరారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# జిల్లాలో నేటి నుంచి పల్స్‌పోలియో

**-5 యేండ్లలోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి**
**- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో ఈనెల 3,4,5వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం పల్స్‌పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియో పోస్టర్, బ్యానర్లను ఆయన అవిష్కరించి మాట్లాడారు. ఈనెల 3న మొదటి రోజు బూత్ యాక్టివిట్, 4,5వ తేదీలలో హౌస్ టూ హౌస్ అక్టివిటి నిర్వహించడం జరుగుతుందన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 2,96,352 గృహాలను సందర్శించి 93667 మంది 5 యేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను అందించాలని సంబంధితశాఖ అధికారులను అదేశించారు.37 ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిధిలో 194, ఉప కేంద్రాల పరిధిలో 586 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 306 హై రిస్క్ ప్రాంతాలను గుర్తించామని వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని అదేశించారు. హై రిస్క్ ప్రాంతాలను కవర్ చేయడానికి 37 మొబైల్ టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిద్దిపేట బస్టాండు-2, రైల్వే స్టేషన్-1, జగదేవాపూర్-1, రాయపోల్-1. సింగన్నగూడెం-1, గజ్వేల్-3, తీగుల్-1, వర్గల్-1, కోహేడ-1, హుస్నాబాద్-2, చేర్యాల పట్టణం-2, దుబ్బాక-1, ప్రత్యేకంగా కొమురవెల్లి జాతరలో-3 మొత్తం 21 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలను, జాతరలో పాల్గొనే పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలియో నిర్వహణ కోసం 57 మంది సూపర్‌వైజర్లు, 2453 వాక్సినేటర్లను నియమించినట్లు తెలిపారు. ఈనెల 3న అంగన్‌వాడీ కేంద్రాలు,పాఠశాలలు తెరిచి ఉంటాయని ప్రలందరూ 5 యేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లా స్థాయిలో రాపిడ్ సోఫాన్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయరాణి, రజిని,మల్లేశ్వరీ, సాయికిరణ్, కిషోర్,శ్రీనివాస్, ప్రభాకర్, సాయికిరణ్, హేమరాజ్‌సింగ్, రమేష్‌రెడ్డి, రాకేష్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతం పెంచేందుకు తెలంగాణ ఓటర్ సంకల్ప పత్రం

**-జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు**

**మెదక్ అర్బన్, మార్చి2 ప్రభాతవార్త:**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణ ఓటర్ సంకల్ప పత్రం రూపొందించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ ఓటర్ సంకల్ప పత్రం సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో ఓటర్ సంకల్ప ప్రతులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చదివించి సంతకంతో తిరిగి ప్రధానోపాధ్యాయులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు ఆదేశించారని అన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా మన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో విద్యార్థి హామీ పత్రం రూపొందించి విద్యార్థులకు అందజేయడం వల్ల మెదక్ జిల్లాలో మెరుగైన పోలింగ్ శాతం నమోదైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్స్ సూపరిండెంట్, హర్దీప్ సింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామంగా అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి 2,ప్రభాతవార్త:**
శరవేగంగా అబివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఒక కోటి 63 లక్షల రుపాయలు అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు, వరద నీటి పైపు లైనుకు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీఠ వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, జిహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌కు మోడర్న్ బస్టాండ్

**-శంకుస్థాపన కొరకు పర్యవేక్షించిన ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్**



హుస్నాబాద్ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**హుస్నాబాద్, మార్చి2,ప్రభాతవార్త**
హుస్నాబాద్ బస్‌స్టాండ్‌ను అదునాతన మోడర్న్ బస్టాండ్‌గా తీర్చిదిద్దేందుకు ఆర్టీసి అధికారులు సిద్ధమయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం బస్టాండ్ ఆధునీకరణ కోసం ఈనెల 8వ తేదీన శంకుస్థాపన చేసేందుకు ఏర్పాటు చేయాల్సిన పనులను కరీంనగర్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లుతో కలసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా శంకుస్థాపన కోసం చేయాల్సిన పనులను గురించి డిఎంకు వివరించారు.ఈ బస్టాండ్ ఆధునికరణ శంకుస్థాపనకు రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## మహిళాసంఘం నిధుల దుర్వినియోగంలో మెప్మాకు సంబంధం లేదు

**-నోటీసులు రద్దు చేయించి, బాధితులకు న్యాయం చేస్తా**
**-బ్యాంకు రుణాన్ని శ్రీనిధికి మళ్లించినవారే..గ్రూపునకు జమకట్టాలి**
**-మెదక్ జిల్లా మెప్మా పీడీ ఇందిర**
**("వార్త ప్రభావం")**



మహిళా సంఘం సభ్యులతో మాట్లాడుతున్న మెప్మాపీడీ ఇందిర

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 2, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీలోని మహిళాసంఘం నిధుల దుర్వినియోగంలో మెప్మాకు ఎలాంటి సంబంధం లేదని మెదక్ జిల్లా మెప్మా పీడీ ఇందిర వెల్లడించారు. శనివారం నాడు "వార్త" దినపత్రికలో రామాయంపేట మెప్మా మహిళా సంఘంలో బయటపడ్డ అవినీతి బాగోతం....మరణించిన వారిపేరునా రుణాలు.తీసుకోని రుణాలకు బ్యాంకు నోటీసులు....నోటీసులతో బాధితుల ఆందోళన.అనే శీర్షికన వచ్చిన వార్తకు జిల్లా మెప్మా పీడీ స్పందించారు. ఈమేరకు ఆమె శనివారం నాడు ఆరోపణలు వచ్చిన విజయలక్ష్మి ఎస్‌హెచ్‌జీ సభ్యులతో పట్టణంలోని దళితకాలనీలోని కమ్యూనిటీ భవనంలో సంఘం సభ్యులతో చర్చించారు. గ్రూపులోని రికార్డులను పరిశీలించి సంఘ సభ్యులను పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం గ్రూపు పరిధిలో జరిగిన నిధుల దుర్వినియోగం విషయంలో మెప్మాకు ఎలాంటి సంబంధంలేదని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రిసోర్స్‌పర్సన్‌తో పాటు గ్రూపులోని ముగ్గురు సభ్యులు గ్రూపు డబ్బులు 10 లక్షలు డ్రాచేసి శ్రీనిధి బకాయిలకు మళ్లించారని, అసలు మెప్మాకు, శ్రీనిధికి సంబంధమే లేదని పేర్కొన్నారు. సంఘంలో సభ్యత్వంలేని మహిళకు అప్పు ఎలా ఇచ్చారని, ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధమేనని అన్నారు. కాగా గ్రూపు సభ్యులు రుణాలు తీసుకోకపోయినా బ్యాంకు నోటీసులు అందిన విషయమై ఆమె మాట్లాడుతూ ఈనోటీసులు రద్దుచేయిస్తానని, బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రూపులోని ఇతర సభ్యులకు సమాచారం లేకుండా గ్రూపు నిధులను శ్రీనిధి పథకానికి మళ్లించిన వారే డబ్బులు గ్రూపుకు చెల్లించి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని పీడీ ఇందిరా సూచించారు.

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని పట్టించుకోని బిఆర్ఎస్

**-అవిశ్వాసంపై పెదవి విప్పని ముఖ్య నేతలు**
**-పార్లమెంట్ ఎన్నికలపై అవిశ్వాస ప్రభావం ఉంటుందా**
**-చైర్మన్‌పై వ్యతిరేకత చూపుతున్న కౌన్సిలర్లు**
**-అవినీతిని నిరూపిస్తే రాజీనామా చేస్తానంటున్న చైర్మన్**





గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం

**గజ్వేల్, మార్చి 2 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పాలకవర్గం, చైర్మన్ మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గు మన్నట్లు విభేదాలు ఉన్నాయి. వీరి వ్యవహారం బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడం విచిత్రంగా ఉందని పలువురు పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్‌.సి.రాజమౌళి ఉండగా అప్పటి నుండే పాలకవర్గ సభ్యులు అతనిపై అసంతృప్తి ప్రకటిస్తున్నారు. గతంలో ఒకసారి చైర్మన్‌ను గద్దె దించాలనే ఉద్దేశ్యంతో అప్పటి జిల్లా కలెక్టర్‌కు చైర్మన్‌పై అవిశ్వాత తీర్మానం ప్రవేశపెట్టాలని వినతిపత్రం ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. అప్పుడు సైతం మంత్రి హరీష్‌రావు పాలకవర్గ సభ్యులకు నచ్చజెప్పి అవిశ్వాసానికి అడ్డుపడ్డారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గంలో మరోసారి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం జిల్లా కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ ఇంతవరకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి తేదీ ప్రకటించలేదు. మున్సిపల్‌లో అభివృద్ధి పూర్తిగా కొరవడింది. పాలకవర్గ సభ్యులు అందరూ చైర్మన్‌ను దించాలనే ఆలోచనతో మున్సిపాలిటీ అభివృద్ధిని పక్కన పెట్టడం జరిగింది. గత సంవత్సరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి రూ.27 కోట్ల సిసి రోడ్ల పనుల గురించి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిధులు మంజూరు చేశారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ తనకు అనుకూలంగా ఉన్న కౌన్సిలర్లకు ఒకతీరు, అనుకూలంగా లేని వారికి మరో రకంగా ఇచ్చారని పలువురు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ అవినీతిపరుడని, చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు పాలకవర్గ సభ్యులు ఫిర్యాదు చేశారు.

**అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా : చైర్మన్ రాజమౌళి**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి హరీష్‌రావుల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, మున్సిపాలిటీలో ఎక్కడా అవినీతి జరగలేదని, అవినీతిని నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. కొందరు పాలకవర్గ సభ్యులు తనపై లేనిపోని అబాండాలు మోపుతున్నారని, మున్సిపాలిటీలో పాలకవర్గ సభ్యులు అంతా అభివృద్ధిలో పాలుపంచుకున్నారని అన్నారు.

**పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపేనా?**

సిద్దిపేట జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పట్టున్న జిల్లాగా పేరుందని, ఇలాంటి సమయంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న చైర్మన్‌పై అదే పార్టీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడంతో బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చూపనుందా అని పలువురు అనుకుంటున్నారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలోని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అవిశ్వాసంపై బిఆర్ఎస్ పార్టీ ఎందుకు పెదవి విప్పడంలేదో అర్థం కావడంలేదు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అతనిపైనే అవిశ్వాసం ప్రకటించడం జరిగింది. ఏదిఏమైనా అవిశ్వాస తీర్మానం అమలు చేస్తే బిఆర్ఎస్ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

**కాంగ్రెస్ వైపు పాలకవర్గ సభ్యుల చూపు?**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి చెందిన కొందరు పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో కొందరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు లేదా ఎన్నికల తర్వాత కొంత మంది పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది.

## పొలాల్లోకి దూసుకెళ్లిన బైక్..ఒకరు మృతి



పొలాల్లోకి దూసుకెళ్లి బైక్ దృశ్యం

**టేక్మాల్,మార్చి 2, ప్రభాతవార్త:**
బైక్ అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి ఒకరు మృతి చెందిన సంఘటన టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్మాల్ శివారులో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఈ విధంగా ఉన్నాయి. ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన తలారి శివకుమార్(32) అనే యువకుడు టేక్మాల్ నుంచి ఎక్లాస్‌పూర్ గ్రామానికి వెళ్తుండుగా మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి పొల్లాల్లోకి వెళ్లి శివకుమార్‌పై పడడంతో బురదలో ఊపిరాడక అక్కడిక్కడే మృతి చెందినట్లు చెప్పారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే రోహిత్‌రావు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంతోపాటు, జంగరాయి, మల్లుపల్లి, అంబాజీపేట,మడూర్, చెన్నాయిపల్లిలో అంతర్గత మురికి కాలువలు, సీసీ రహదారి పనులను ఆయన ప్రారంభించారు. అలాగే ఖాజాపూర్‌లోని పెద్దమ్మ గుడి 3వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎన్ఆర్ఈజీఎస్ పనుల ద్వారా ఈ పనులను చేపట్టినట్లు ఆయన వివరించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు అమలు పర్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తానని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే మెదక్ వెనుకబడిందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అంబాజీపేట వద్ద గ్రామస్తులు ఎమ్మెల్యే వద్దకు వెళ్లి మా గ్రామంలో నేటికి ఒక్క అభివృద్ధి పనులు జరగలేదని, మీరు గ్రామానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. చిన్నశంకరంపేటలో విద్యార్థులు ఎమ్మెల్యేకు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ స్వాగతానికి ఎమ్మెల్యే రోహిత్‌రావు పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మనోజ్,గోపాల్‌రెడ్డి, గంగా నరేందర్, మాజీ సర్పంచి రాజిరెడ్డి,సిద్దిరాములు,శ్రీమన్నారాయణరెడ్డి,రాజశేఖర్ రెడ్డి, బాలకిషన్, చిరంజివి, కోడూరి రమేష్ గౌడ్, బిక్షపతి(గుడ్డు), శంకరయ్య, లక్ష్మీ, నాగేంద ర్‌రెడ్డి, రామచంద్రం, బండెల సాయిలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక, పర్యాటక శోభ సంతరించేలా ఏర్పాట్లు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్‌లు, అధికారులు

**పాపన్నపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక శోభ సంతరించేలా ఏడుపాయల జాతరకు ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. ఈ నెల 8 నుండి 10వరకు మూడు రోజుల పాటు వైభోవేపేతంగా నిర్వహించనున్న ఏడుపాయల జాతర ఏర్పాట్ల ప్రగతిపై శనివారం జాతర ఆవరణగల హరిత హోటల్ నందు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో రమాదేవి, దేవాదాయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ బాలాగౌడ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, సంభందిత ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్‌బీ రెవెన్యూ, పోలీస్ ఎక్సైజ్, లీగల్ మెట్రాలజీ, ఆర్టీసీ, ఫైర్, మెడికల్,విద్యుత్, మత్స్యశాఖ, వెటర్నరీ, సబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌లు మాట్లాడుతూ గత అనుభవనాలను దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. భక్తుల నుండి ఎటువంటి ఫిర్యాదు రాకుండా ఉండడమే జాతర విజయవంతానికి నాంది అని అన్నారు. కాబట్టి అధికారులు సమిష్టిగా, సమన్వయంతో ఈ నాలుగు రోజులు పాటు మరింత కష్టపడి పనిచేయాలని, సమయం దగ్గరపడుతున్నందున అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు పిన్ పాయింట్ వారిగా రోజూ వారి షిఫ్ట్ ప్రకారం సిబ్బందికి విధులు కేటాయించి, పాసులు జారీ చేయాలని, తద్వారా సిబ్బంది విదులు సమర్థవంతంగా నిర్వహిస్తారని అన్నారు. బ్యారీ కేడింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, పారిశుద్యం పై ఎక్కువ మంది పారిశుద్య కార్మికులను నియమించుకోవాలని, షవర్లు, మంచి నీటి కులాయిలు, శౌచలాయాలు, విద్యుత్ అంతరాయం రాకుండా చూడాలన్నారు.జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి బస్సులు నడపాలని, గజ ఈతగాళ్లు, వైద్య ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల రమేష్ మాట్లాడుతూ వివిధ శాఖ మద్య ఉన్న చిన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాత నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆలయంలో భక్తులకు త్వరగా దర్శనం లభించేలా విధంగా క్యూలైన్ నిర్వహించాలని, భక్తులతో కలిసి సిబ్బంది ఎక్కడ దురుసుగా ప్రవర్తించరాదని, చాలా సహనంతో విధులు నిర్వహించాలన్నారర. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత, దుర్వాసన ఉండకుండా చర్యలు తీసుకోవాలని, వివిఐపి దర్శనాల్లో ఆలయ మర్యాదలు పాటించాలని ఆలయ ఈవోను ఆదేశించారు. జాతర సమయంలో కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. డీఎస్పీ రాజేశ్వర్ మాట్లాడుతూ ఏడుపాయల జాతరలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడానికి ఎస్పీ ఆదేశాల మేరకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఏరియాలో పోలీస్ సిబ్బందిని ప్రజలకు రక్షణగా అందుబాటులో ఉంటారని, ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డీఆర్‌డీవో శ్రీనివాస రావు, ఏడి మైన్స్ జయరాజ్, మత్స్యశాఖ అధికారి నరసింహారావు, ఆర్టీసీ డీఎం సుధ, ఇండస్ట్రీస్ జీఎం కృష్ణమూర్తి, ఈఈ పీఆర్ నర్సింలు, ఆర్అండ్‌బీ ఈఈ సర్దార్ సింగ్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వాలి

**దీపాదాస్ మున్షీని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేత దాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

మూసాపేట్, మార్చి 2, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీని కలిసి శనివారం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. 40 ఏళ్ళుగా తాను కాంగ్రెస్ పార్టీలో ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశానని దీపాదాస్ మున్షీకి వివరించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో దీపాదాస్ మున్షీ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాకారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని, ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు.

## వడ్డెరుల సమగ్రాభివృద్ధికి ఎస్టీ జాబితాలో చేర్చాలి

**సిఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన వేముల వెంకటేష్**



సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త:అన్ని రంగాలలో వెనుకబడి దుర్భరదారిద్ర్య జీవితాన్ని గడుపుతున్న 20 లక్షల మంది వడ్డెరులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని జాతీయ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్ ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా వేముల వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు అమలుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపాలని కోరారు. అలాగే గతంలో కా ంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరులకు మైనింగ్‌పై 20 శాతం ఇచ్చిన రిజర్వేషన్‌లను ప్రస్తుతం కూడా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పనుల్లో 15 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని రద్దు చేసి కేవలం ఒకటిన్నర శాతం కేటాయించి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. సిఎంను కలిసిన వారిలో వెంకటేష్‌తోపాటు సంఘం నాయకులు పిట్ల శ్రీధర్, వల్లెపు శివకుమార్, పిట్ల ఖతల్, బండారు కుమార్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముసారంబాగ్ బ్రిడ్జి నిర్మాణంపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే



హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం నాడు జిహెచ్ఎంసి ప్రాజెక్టు ఆఫీసర్ ఈఈ శ్రీకిరణ్‌తో కలిసి గోల్నాక కార్యాలయంలో న్యూ దుర్గానగర్, ఓల్డ్ దుర్గానగర్, అంబేద్కర్‌నగర్, ఆలీయా కేఫ్ తదితర బస్తీవాసులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముసారం బాగ్ కొత్త బ్రిడ్జి నిర్మాణం వల్ల కలిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కారించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈఈకి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బస్తీ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజెఐఎంలో అన్యువల్ ఫెస్ట్ మిలాన్ -24



సాంస్కృతిక కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త : విజ్ఞాన జ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రతి ఏడాది 3 రోజుల పాటు నిర్వహిస్తున్న వివిధ కార్యక్ర మాలలో భాగంగా ఈసారి మిలన్-24 పేరుతో క్రీడలు, బిజినెస్ ప్లాన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బిజినెస్ ప్లాన్ విభాగంలో నిర్వహించిన పోటీల లో పలు కళాశాలకు చెందిన 13 టీమ్‌లు పాల్గొనగా, వాటిలో భవ న్స్ వివేకానంద కాలేజ్‌కి చెందిన విద్యార్థులు ప్రసాద్ విలాస్, యాష్ బో హారా ప్రతీక్, సుమిత్‌శర్మ టీమ్ విజేతలుగా నిలిచి రూ.20.000 ప్రైజ్ మనీ ని అందుకున్నారు. రెండవ స్థానంలో శివశివాని మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన హర్షిత్, పర్కార్‌సింగ్ నిలిచి రూ.10,000 ప్రైజ్ మనీని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా ఎంపరా దిగమ్, ఛీఫ్ ఆఫ్ స్టాఫ్ ఏ.కార్తికేయ, పిప్స్ సంస్థ కె.విప్లవ్‌లు వ్యవహ రించారు.క్రీడల్లో పోటీ నిర్వహించగా నగరానికి చెందిన 30 కాలేజీ లకు చెందిన 700మంది క్రీడాకారులు, చెస్, క్యారెమ్స్, బాస్కెట్ బాల్, త్రోబాల్, బ్యాడ్మింటెన్, క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు.

## భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయి

**మాజీ ఎంపి, బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



బండ్లగూడ కార్పొరేషన్‌లోని వెస్టర్న్ కాలనీలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త : నిత్యం భగవన్నామ సర్మరణం చేయడం వలన సర్వ పాపాలు హరించుకుపోతాయని చేవెళ్ల మాజీ ఎంపి, బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని వెస్టర్ కాలనీలో జరిగిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ దైవ నామ జపం జరుగు తుందో? ఎక్కడ దైవ కార్యం నిర్వహించబడుతుందో అక్కడ విజయం తప్పకుండా లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ జన్మలోనే పరంధాముడిని చేరుకోవాలంటే ధర్మ మార్గంలో నడుస్తూ, అనుక్షణం హరినామ జపం చేయాలని సూచించారు. కలియుగంలోని కష్టాలను దాటాలంటే హరినామ జపం ఒక్కటే మార్గమన్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన జరిగినప్పటి నుంచి మనదేశంలో శాంతి, భక్తి, సోదర భావాలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ మాలతీ నాగరాజు, బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నేతలు మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, మార్చి 2 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని లిటిల్ మిరాకిల్ స్కూల్, ఇంగ్లీష్ స్కాలర్ స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు కౌన్సిలర్ నర్సా రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్ మౌనిక విష్ణువిర్ధన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనగావించి ప్రారంభించారు. వేడుకలను పురస్కరించుకొని చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల స్థాయి నుండే ఉన్నతమైన విద్యాబోధనతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పల్స్ పోలియోపై అవగాహన కలిగిస్తున్న ర్యాలీ

## పోలియో రహిత సమాజం కోసం కృషి

**డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి పిలుపు**

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: జిరో నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు 3వ తేదీన ఆదివారం తప్పని సరిగి వేయించి పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దామని సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ రిజినల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోలియో వ్యాధి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 'పోలియో వైరస్' అనే క్రిమి వల్ల ఒకరి నుంచి మరోకరికి సంక్రమిస్తుందని, ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడ జరుగుతున్నదని ఆయన వివరించారు. శనివారం పల్స్ పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సుల్తాన్ బజార్, చెప్పల్ బజార్ తదితర బస్తీలలో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా, సూపర్‌వైజర్ నర్సుబాయి, ఎఎన్ఎం సుహాసిని, ఇందిరా, జయలక్ష్మి, రాధ, సునిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు విశ్వవిద్యాలయ జెఎల్.నర్సింహారావు యువ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖ ప్రతీ సంవత్సరం మార్చి 27న ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని జరుపుకుంటూ దానిలో భాగంగా జె.ఎల్.నర్సింహారావు పేరుమీద యువ పురస్కార ప్రదానోత్సవం జరుపుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అన్నారు. నాటక రంగంలో వివిధ విభాగాలు నటన, దర్శకత్వం, మేకప్, లైటింగ్, సెట్స్, ఇతర సాంకేతిక అంశాలలో కృషిచేసిన 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఫెస్ట్



సైన్స్‌ఫెస్ట్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

నాచారం, మార్చి 2 ప్రభాతవార్త: పల్లవి ఇంటర్నేషనల్ స్కూలో యురేకా పేరుతో సైన్స్‌ఫెస్ట్‌ను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సైన్స్ ఫెస్ట్‌లో పాల్గొని వివిద అంశాలపై తమ ప్రతిభను కనబరిచారు. బాచుపల్లి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ అనురాధా మూర్తి, డైరెక్టర్ సుశీల్ కుమార్‌ల మార్గదర్శకత్వంలో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 6 వరకు విద్యార్థుల శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మెటీరియల్ సైన్స్ నుంచి ఖగోళశాస్త్రం వరకు విస్తరించిన అంశాలపై ఈవెంట్ నిర్వహించారు. గాలి, నీటి యొక్క రహశ్యాలను లోతుగా పరిశోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాంతి ప్రసంగిస్తూ నేటి యువతలో సృజనాత్మకతకు గల ప్రాముఖ్యతను తెలియజేశారు. వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారికి ఎలా చైతన్యవంతం చేయాలి.

## భారత దేశ సంస్కృతి, సాంప్రదాయలు చాలా గొప్పవి



హారేక్రిష్ణ నామ్ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

చార్మినార్,మార్చి 2 ప్రభాతవార్త : భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ అన్నారు. హైదరాబాద్ హారేక్రిష్ణ నామ్ సంకీర్తన కమిటి ఆధ్వర్యంలో పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో శని,ఆదివారాలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సర్బోజ నిన్ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పాతబస్తీలో వైభవంగా శ్రీ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆదివారం ఘాన్సీబజార్ డివిజన్ పరిధిలో ఊరేగింపును జరుపుతున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటి ప్రతినిధులు నిమయ్ మల్లిక్,మందిరా నస్కర్, కార్తీక్,జాగో,వికాస్,శంకర్,హేమంత్ పాల్గొన్నారు.

### 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు పల్స్ పోలియో

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త : నిండు జీవితానికి రెండు చుక్కలు. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకు ఐదేళ్ళలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కమీషనర్ పి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఉదయం 9:00 గంటలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ సెంటర్ల లో పల్స్ పోలియో బూత్ ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.



గండిపేట మండలం మంచిరేవుల గ్రామం నుంచి శ్రీశైల పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లిన శివ స్వాములు సురేష్, శివ, నాగేష్, రమేష్, చంద్ర కుమార్‌లు

## దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు పివి

**మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.**



స్వామి రామానందతీర్థలో పీ.వీ.నర్సింహారావు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని,పీ.వీ.తనయ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి,పీ.వీ.ప్రభాకర్‌రావు

బేగంపేట మార్చి 2,ప్రభాతవార్త : దేశం గర్వించ దగ్గ గొప్ప నాయకులు మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు అని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బేగంపేట బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 9లోని స్వామి రామానంద తీర్థ మెమోరియల్ కమిటీలో పీ.వీ.నరసింహారావుకు భారత ప్రభుత్వం ,,భారత రత్న ;ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళణం నిర్వహించారు.ఈకార్యక్రమానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా స్వామి రామానంద తీర్థ ప్రాంగణం లోని పీ.వీ. విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీ.వీ.నర్సింహారావు ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ.వీ.కి భారత రత్న ప్రకటించిన ప్రధాని మోదీకి,కేంద్ర ప్రభుత్వానికి తలసాని కృతజ్ఞతలు తెలియజేసారు.దేశానికి చేసిన సేవలకు గుర్తింపుకు లభించిన గౌరవం భారత రత్న అని పేర్కొన్నారు.మంత్రి గా,ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎంతో విశేషమైన సేవలు అందించారని,గుర్తు చేసారు.ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వచ్చిన ఘనత కూడా పీ.వీ.కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో పీ.వీ. బంధువులు, కుమారుడు పీ.వీ.ప్రభాకర్‌రావు, తెలంగా ణ ప్రభుత్వ మాజీ సలహా దారుడు వేణుగోపాలచారి గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్,కార్పోరేటర్ మహేశ్వరి,బీఆర్ఎస్ నాయకులు ఖశ్రీనివాస్‌గౌడ్,శ్రీహరి,శేఖర్,ఆరిఫ్ పాల్గొన్నారు.

## తెలుగుభాష నేర్చుకునేందుకు ఉపయుక్తంగా బొమ్మాబొమ్మా నీపేరేమి సంపుటి

**రాష్ట్ర విద్యాశాఖ మోడల్‌స్కూల్ సంయుక్త డైరెక్టర్ పి.సరోజినీదేవి**



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సరోజినీదేవి, బ్నిం, చొక్కాపు, శ్రీధర్

రవీంద్ర భారతి, మార్చి 2 ప్రభాత వార్త : తెలుగుభాష నేర్చుకునేందుకు జ్యోతిర్మయి రచించిన బొమ్మా బొమ్మా నీ పేరేమి సంపుటి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మోడల్ స్కూల్ సంయుక్త సంచాలకురాలు పొలదుగు సరోజినీదేవి అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జ్యోతిర్మయి తెలుగు గజల్ అకాడమీ జ్యోత్స్నా ఆధ్వర్యంలో బ్నిం సభాధ్యక్షతన పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పి.సరోజినీదేవి జ్యోతిర్మయి మళ్ళ రూపొందించిన బొమ్మాబొమ్మా నీపేరేమి? బొమ్మల వర్ణమాలను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలుగు అక్షరాలను పిల్లలు ఆసక్తిగా నేరుకునేందుకు జ్యోతి ప్రయత్నం అభినందనీయమని, ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని కోరారు. చొక్కాపు వెంకటరమణ బొమ్మలు అందంగా పిల్లల్ని ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కికృష్ణ, వసీరా, ఎ.రామకృష్ణ, సమ్మెట ఉమాదేవి, జి.శ్యామల, జె.శ్యామల, అబ్దుల్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

**కాలనీల సంక్షేమ సంఘాల సహకారంతోనే కుత్బుల్లాపూర్‌లో**

## రాష్ట్రస్థాయి గుర్తింపు: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకట్‌రామిరెడ్డినగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు సతీష్ ఘట్టోజును శాలువాతో సత్కరిస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 2 ప్రభాత వార్త: సంక్షేమ సంఘాల పూర్తి సహాయ, సహకారాలతోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించిందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకటరామిరెడ్డినగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు సతీష్ ఘట్టోజు ఆధ్వర్యంలో రంగారెడ్డినగర్ డివిజన్ సంక్షేమ సంఘ, నందానగర్ బస్తీ సంక్షేమ సంఘాల డివిజన్ ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించేందుకు తోడ్పడ్డ సతీష్‌గట్టోజు, బి.కార్తీక్‌గౌడ్, అభి, శ్రీశైలం, సుమన్, తేజ యాదవ్, రమేష్‌గౌడ్(రమ్మి), ఆజీత్‌లను అభినందించారు. పుట్టినరోజు జరుపుకుంటున్న సతీష్ ఘట్టోజును శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ ప్రత్యేకంగా అభినందించి షాలువాతో సత్కరించారు. ప్రతిడివిజన్‌లో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చడంతోపాటు భవిషత్ తరాల అవసరాలకు అనుగునంగా అభివృద్ధికార్యక్రమాలను రూపొందించి నిర్వహించినట్లు తెలిపారు.

## బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని నడ్డాకు వినతి

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: బీసీలకు అత్యధిక పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని బీజేపీ అధినాయకత్వాన్ని ఓబీసీ మోర్చ నేషనల్ మెంబర్ పెరిక సురేష్ కోరారు. ఈ మేరకు ఆయన బీజేపీ జాతీయ అధ్యక్ష్యుడు జేపీ నడ్డాను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఉన్న 17 సీట్లలో 5 రిజర్వ్ స్థానాలు మినహా మిగిలిన 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించాలని పేర్కొన్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో తమ సామాజికి వర్గం బలమైన వర్గంగా ఉందని ఈ స్థానంలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. పార్లమెంట్ స్థానంలో దశాబ్దాలు ఒకే సామాజిక వర్గానికి అడ్డాగా మారిందన్నారు. అన్ని పార్టీలు ఇదే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో బీజేపీ ఇక్కడ బీసీ అభ్యర్థికి కెటాయిస్తే గెలుపు సులభం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నియోజక వర్గంలోనే లక్షా 50వేల మంది పెరిక సామాజిక వర్గం ఉందని గుర్తు చేశారు. తమ సామాజిక వర్గంతో పాటు బీసీ, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలు తమకు మద్దతు పలుకుతున్నాయని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించడం వల్లే ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సముచిత స్థానం ఇవ్వాలన్నారు.

**పొన్నం ప్రభాకర్ తల్లిని విమర్శించిన బండి సంజయ్‌ను**

## పార్టీ నుంచి బహిష్కరించాలి: గౌడ సంఘం

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాతృమూర్తిని ఉద్దేశించి పరుష పదాలతో దూషించిన బిజెపి ఎంపి బండి సంజయ్‌ను తక్షణమే బిజెపి అధిష్టాన వర్గం పార్టీ నుంచి బహిష్కరించాలని తెలంగాణ గౌడ సంఘం డిమాండ్ చేసింది. మహిళా లోకం, సభ్యసమాజం తలదించుకునేలా ఆమెపై సంజయ్ వ్యాఖ్యలు చేశారని, ఇలాంటి వ్యక్తులు రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా ఉండే అర్హత లేదని సంఘం నాయకులు హెచ్చరించారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ నిత్యం దైవనామస్మరణ చేసుకుంటూ ఆలయాలను సందర్శిస్తూ హైందవ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తున్న హిందువు పొన్నం ప్రభాకర్ అన్న విషయాన్ని బండి సంజయ్ మరిచి రాజకీయ లబ్ధి కోసం నకిలీ పాటలు పాడే వ్యక్తి సంజయ్ అని, ఆయన బ్లాక్ మెయిల్, బెదిరింపులు, వసూళ్ళ రాజకీయాలు అందరికి తెలుసునని లక్ష్మణ్‌రావుగౌడ్ ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బి.ధనుంజయ్ గౌడ్, రమేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, శ్రీధర్, అన్వేష్ పాల్గొన్నారు.

## మహంకాళి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌కు సత్కారం



మహంకాళి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్‌ను సత్కరిస్తున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు

బేగంపేట మార్చి 2,ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరిక్ష రాసేందుకు తండ్రితో కల్సి వెళుతున్న విధ్యార్థిని బైక్ స్కిడ్ అయి గాయపడిన ఘటనలో ఆ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న మహంకాళీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్ వెంటనే తన వాహనంలో బాలికను సమీపంలోని ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహింపజేసి సకాలంలో ఆమె పరిక్ష రాసేలా విధ్యార్థినిని ఎగ్జామ్ సెంటర్ కు చేర్చారు.ఈ విషయం తెల్సుకున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు బాలికను సకాలంలో ఆస్పత్రికి చేర్చి అనంతరం ఎగ్జామ్ సెంటర్ కు చేర్చడంపై ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్‌ను ఏసీపీ అభినందించారు. ఎవరైనా విధ్యార్థులు పరిక్ష రాసేందుకు వెళుతున్న సమయంలో గాయపడినా, ప్రమాదాల పాలైనా,లిఫ్ట్ అడిగినా వాహనదారులు స్పందించాలని కోరారు. అలాగే పోలీసులు కూడా తమ సహాయ సహకా రాలు అందించాలని సూచించారు.

## జీహెచ్ఎంసీలో సమస్యలపై మంత్రి పొన్నంను కలిసిన డిప్యూటీ మేయర్



తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త: నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి జీహెచ్ఎంసీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను సచివాలయంలో కలిశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అనంతరం వారు మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన పార్టీ ఐటి సమావేశం



సమావేశంలో పాల్గొన్న జనసేన శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 2, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఐ.టి.విభాగం చైర్మన్ మిర్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జనసేన పార్టీ ఐటి సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి అక్రమాల ప్రభుత్వానికి చరమగీతం పాడేలా, ఎన్నికల కల సంగ్రామానికి సై అంటూ జనసైనికులు, టిడిపి శ్రేణులు అందరూ కలిసి పార్టీ విజయం కోసం కలిసి పనిచేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, జనసేన పార్టీ నేతలు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో కుట్టు మిషన్ల శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయం



మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, మార్చి 2, ప్రభాతవార్త : మహిళలు స్వయం శక్తితో పెరిగేందుకు తమ వంతు భాధ్యతగా సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ వారికి కుట్టు మిషన్‌ల శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు.శనివారం మోతీనగర్ కమ్యూనీటి హాల్‌లో సేవా భారతి కార్యాలయంలో మహిళ సాధికారత పేద మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 30మంది పేద మహిళలకు కుట్టు మిషన్‌లను అందజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు శిక్షణ పొందిన గ్రూప్ మహిళలకు సర్టిఫికెట్లను కూడా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎప్పటికపుడు సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు పేదల కష్టాలను తెలుసుకుని వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారని పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని ఇతరులకు మార్గదర్శకంగా సేవా భారతి ట్రస్ట్ నిలవడం ఎంతో అభినం దనీయమని పేర్కొన్నారు. సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీతా రామయ్య, వైస్ చైర్మన్ ఎస్ఎన్ భైరెడ్డి, మానేజింగ్ ట్రస్టీ సిఎస్ఆర్ మూర్తి, కోశాధికారి జె.నాగేశ్వరరావు, ట్రస్టీలు మహేష్ నాయకులు, మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్‌కుమార్, నాగుల సత్యం,ఆవుల సంజీవ పాల్గొన్నారు.

# అక్రమంగా డంపు చేసిన ఇసుక సీజ్

**-ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు : సిఐ శ్రీను**

**చేర్యాల (దూల్మిట్ట),మార్చి 2,ప్రభాతవార్త**

అక్రమంగా డంపు చేసి ఉంచిన ఇసుకను పోలీసులు సీజ్ చేసిన సంఘన జాలపల్లి గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామ వాగు సమీపంలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా ఇసుకను డంపు చేసి ఉంచారని పోలీసులకు నమ్మదగిన సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేర్యాల సిఐ శ్రీను, మద్దూరు ఎస్సై యూనస్ అహ్మద్ అలి, రెవెన్యూ అధికారులతో కలిసి డంపులను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం సిఐ శ్రీను మాట్లాడుతూ చేర్యాల సర్కిల్ పరిధిలో ఎవరైన ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలించిన, డంపు చేసి ఉంచిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించిన చర్యలు తప్పవని, ఎక్కడైన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే ఆ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌కు గాని డయల్ 100కైన సమాచారం ఇవ్వాలని సూచించారు.


ఇసుక డంపులను చూపిస్తున్న సిఐ,ఎస్సై

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు


జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 2, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరని శనివారం కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో నిర్మితమైన మల్లన్నసాగర్ రిజర్వాయరులో ముంపునకు గురైన ప్రజలకు నేటికి సరైన న్యాయం జరగలేదని సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. నాలుగు సంవత్స రాల నుంచి కొంత మంది ఇంకా అర్అండ్అర్ ప్యాకేజీలను కోసం ఇతరత్రా పరిహారాల కోసం వేచి చూస్తున్నారని త్వరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముంపు బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అంతకు ముందు మున్సి పల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్‌కు సంబంధించి అర్టీఐ చట్టం ద్వారా రికార్డుల తనిఖీకి కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా అ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్,శివచంద్రలు శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణికి దరఖా స్తు అందించారు. అయా కార్యక్రమాలలో సీసీఅర్ సంస్థ జిల్లా అధ్యక్షులు గుండ్ల శివచంద్రం, రాష్ట్ర మీడియా కో-అర్డినేటర్ సాజిద్, సంపత్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం


ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్,మార్చి2,ప్రభాతవార్త**
హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్మిస్తున్న మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు హుస్నాబాద్‌కు చెందిన కొండూరు శశికళరవిందర్(కెకె సూపర్ మార్కెట్)వారు శనివారం రోజున రూ 11వేల1వంద 11 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించినట్లు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూనే ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన కార్యదర్శి

**కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త**
కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారి పక్కన అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల బిల్డింగ్ నిర్మాణం అనే శీర్షికన శనివారం 'వార్త పత్రికలో' ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై కార్యదర్శి తిరుపతిని వివరణ కోరగా అ బిల్డింగ్ నిర్మాణం చేపట్టిన యాజమానికి నోటిసులు ఇచ్చామని నాలుగు రోజులల్లో సమాధానం ఇవ్వడంతో పాటు డిటిసిపి అనుమతి పత్రాలను పంచాయతీ కార్యాలయంలో అందించాలని సూచించినట్లు అయన తెలిపారు. లేనిచో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని కూల్చి వేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు


గ్రాడ్యుయేషన్ డేలో మాట్లాడుతున్న డా॥ భాస్కర్‌రావు

**సిద్దిపేట అర్బన్, మార్చి 2, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో వికాస్ హై స్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు శనివారం గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ హై స్కూల్ చైర్మన్, ప్రముఖ డా॥ భాస్కరావు విద్యార్థులకు సమాజం, చదువు పట్ల మెదులుకునే విధానంపై అవగాహన కల్పించారు. డా॥స్వామి తదితరులు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుమోహన్, ఉపాధ్యాయులు రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పాలన


స్వయం పాలన జరుపుకున్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
మండల పరిధి తుర్కల మాందాపూర్‌లో ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం నాడు నిర్వహించారు. డీఈవోగా కౌసల్య, ఎంఈవోగా నరేందర్, ప్రధానోపధ్యాయులుగా దుర్గపతిలు వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపధ్యాయుడు ఫణింద్ర, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, రామలింగం, రాజశేఖర్, మంజుల, సంతోషిలు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్తు బిల్లుల పంపిణీ


ఉచిత బిల్లును ఇస్తున్న విద్యుత్తు సిబ్బంది

**చిన్నశంకరంపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహాలక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ప్రవేశపెట్టిన సందర్భంగా మండలంలోని చెన్నాయిపల్లి,మడూర్, గజగట్లపల్లి, ఖాజాపూర్ తదితర గ్రామాలలో శనివారం విద్యుత్తు శాఖ ఉచిత విద్యుత్తు బిల్లులను అందించారు.

## తొగిట విద్యార్థినికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు


ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకుంటున్న శ్రావణి రెడ్డి

**హవేళిఘనపూర్,మార్చి 2,ప్రభాతవార్త:**
హవేళిఘనపూర్ మండల పరిధి తొగిట గ్రామానికి చెందిన కసిరెడ్డి శ్రావణి రెడ్డి ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించింది. శ్రావణి రెడ్డి రైతు బిడ్డగా తల్లితండ్రులు, శ్రీనివాస్‌రెడ్డి యశోద దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇద్దరు కుమార్తెలు మొదటి కుమార్తె శ్రావణిరెడ్డి చిన్నప్పటినుండే చదువులో ముందుండి ప్రతిభ కనబరుస్తుంది. గురుకుల ఫలితాల్లో టీజీటీ,పీజీటీ, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించింది. విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మొదటి తరగతి నుండి ఐదవ తరగతి వరకు మెదక్ పట్టణంలో చదవగా, ఆరవతరగతి నుండి ఇంటర్మిడియేట్ వరకు నవోదయ వర్గల్‌లో చదివానని, బిఎసీ, బీఈడి మైసూర్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేసిందని తెలిపారు. ఎమ్మెస్సీ సెంట్రల్ యూనివర్సింటి, కేరళ రాష్ట్రంలో చదువగా, గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం గురుకుల నోటిఫికేషన్ వేయగా కష్టపడి చదివి మూడు ఉద్యోగాలు సాధించడంతో తన కుటుంబానికి సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ యువకులు గ్రామ పెద్దలు, అభినందించారు.

## విద్యార్థులకు అండగా నిలిచిన సాయి చరణ్ గౌడ్


విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్న సాయి చరణ్ గౌడ్

**పటాన్‌చెరు,మార్చి 2,ప్రభాతవార్త:**
రామచంద్రాపురం మండలం ఈదుల నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ఉదయం పూట ఒక గంట, సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న క్రమంలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందించటానికి అభ్యర్థించగా తెల్లాపూర్ మున్సిపాలిటి వైస్ చైర్మన్ రాములుగౌడ్ తనయుడు చరణ్ గౌడ్ తన సొంత ఖర్చులతో ప్రతి నిత్యం విద్యార్థులకు అల్పాహారం, ఈవినింగ్ స్నాక్స్ అందించడం గొప్ప విషయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఫిబ్రవరి 8వ తారిఖు నుండి విద్యార్థులకు అల్పాహారం, స్నాక్స్ అందించడం కోసం స్థానిక దాతల సాయం తిసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించడంతో పాఠశాల గణిత ఉపాధ్యాయులు సాయిని సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి విద్యార్థులకు అల్పాహారం స్నాక్స్ అందించడానికి ముందుకు రావడం జరిగిందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి సాయి చరణ్ గడ్ మాట్లాడుతూ మన పాఠశాల ఉపాధ్యాయులు మీ కోసం కష్టపడుతున్నారని,మీరు ఇష్టంతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తేస్తే నాతో పాటు మరి ఎంతో మంది మీకు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో నేడు పల్స్ పోలియో కార్యక్రమం...


పోలియో చుక్కలు వేయించాలని ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**హవేళిఘనపూర్,మార్చి 2,ప్రభాతవార్త:**
హవేళి ఘనపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని హవేళి ఘనపురం గ్రామంలో బడి పిల్లలతో ర్యాలి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నాడు 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలే కార్యక్రమం నిర్వహించారు. నిండు ప్రాణానికి రెండు చుక్కలు స్లోగన్లతో స్కూల్ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, పిహెచ్ఎన్ సాయవ్వ, దేవకళ,ఆశ వర్కర్ జ్యోతి,దత్త లక్ష్మీ, స్కూల్ ఉపాధ్యాయురాలు భారతి పాల్గొన్నారు.

## నర్సింగరావు పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన


స్వయం పాలన జరుపుకున్న విద్యార్థులు

**పాపన్నపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
పాపన్నపేట మండల పరిధిలోని నర్సింగరావుపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఈవోగా అనిల్, ఎంఈవోగా దీక్షిత, హెచ్ఎంగా అర్చన, ఉపాధ్యాయులుగా కార్తీక్, బబ్లు, వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కుర్తివాడ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, భట్టు నాగరాజు, పాఠశాల ప్రధానోపధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయుడు చిరంజీవి, మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**హవేళిఘనపురం,మార్చి 2,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రెవంతర్‌రెడ్డి చిత్రపటానికి హవేళిఘనపూర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో శనివారం నాడు పాలాభిషేకం చేశారు. శుక్రవారం నాడు విడుదల చేసిన డీఎసీ నోటిఫికేషన్ పై హర్షం వ్యక్తం చేస్తూ హవేళీఘనపూర్ మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అదిల్ పాషా ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహించిందని, వారి జీవితాలతో చెలగాటం ఆడి, విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారరు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిర 100 రోజుల్లోనే మెగా డీఎస్సీ, 11602 ఉద్యోగాలను వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతతో సీఎం రెవంత్‌రెడ్డికి హవేళీఘనపూర్ మండల యూత్ కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గడ్డం శ్రీశైలం, చాకలి ప్రశాంత్, మూడవత్ గణేష్, వినోద్, షకిల్, రవి, అంజద్, రమేష్, పిరయా,బాబు, సతీష్, బాబు, సంజీవ్, ఆంజనేయులు, రాజయ్య, రవీందర్‌రెడ్డి,రమేష్, తొగిట, మూతిరామ్, రమేష్, ఇస్మాయిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మంజీరా విద్యాలయంలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే

**రామాయంపేట, మార్చి 2, ప్రభాతవార్త ః**
స్థానిక మంజీరా విద్యాలయంలో ఈరోజు యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకొని ప్రైమరీ క్లాస్‌లోకి వెళ్లబోతున్నటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథిగా వచ్చిన రాజేశ్వరి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులకు తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించి ప్రతిరోజు వాళ్లకి జరగినటువంటి విషయాలను తెలుసుకోవాలని, ఏది మంది ఏది చెడు తెలియచెప్పాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఒక్కో విద్యార్థిలో ఒక్కో కళ ఉంటుందని వాళ్లలో దాగి ఉన్నటువంటి కళను వెలికి తీయడమే మంజీరా పాఠశాల యొక్క లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. స్టేజిపైన గ్రాడ్యుయేషన్ డ్రెస్సులతో సర్టిఫికేట్లు తీసుకున్న పిల్లలను చూసి వారి తల్లి దండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, ఉపాధ్యాయులు ప్రసన్న, సుధాకర్, స్వాతి, భావన, అమూల్య, మౌనికలు పాల్గొన్నారు.

## అన్నా తనూజకు పీహెచ్‌డీ

**పటాన్‌చెరు,మార్చి 2,ప్రభాతవార్త:**
గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరబాద్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి అన్నా తనూజ సఫాలాను డాక్టరేట్ వరించింది. బయోను క్రోమోలిక్యూల్స్‌తో బెంజిమిడాజోల్ కంజెనర్ల సరస్పర చర్యపై సమగ్ర బయోఫిజికల్ సిద్దాంతక అధ్యయనం చేసి సిద్దాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయ్ కేతన్ సాహు శనివారం విడుదల చేసిన ప్రకనటలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం, ప్రయోగాత్మక పద్దతులను ఉపయోగిస్తూ, పరస్పర చర్యల థర్మొడైనమిక్స్, జీవ పరమాణు నిర్మాణంపై ఉత్పన్నాల ప్రభావాన్ని విశ్లేశించింది. సమగ్ర పరిశోధన పని పరమాణు పరస్పర చర్యలపై మన అవగాహనను పెంపొందించమే కాకుండా హేతుబద్దమైన ఔషద రూప కల్పన, ఔషత సరఫరా వ్యవస్థల అభివృద్ధికి లోతైన అవగాహనను కల్పించిందన్నారు. అన్నా తనూజ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పిహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరబాద్ ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మోతహర్ రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి, డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందిచినట్లు వారు ఒక ప్రకనటలో తెలిపారు.

## వైకుంఠధామంలో అభివృద్ధి పనుల పరిశీలన

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 2, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని వైకుంఠధామంలోని పలు అభివృద్ధి పనులను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శనివారం పరిశీలించారు. మున్సిపల్ ఏఈ. నరేశ్‌తో కలిసి వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దాదాపు 50 లక్షలతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. వైకుంఠధామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు అతి తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వైకుంఠధామాలన్నింటిని దశల వారిగా అభివృద్ధి చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

## బిటిరోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలి : ఎమ్మెల్యే

**పూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** బిటిరోడ్డు నిర్మాణపు పనుల్లో నాణ్యతను పాటించాలని పరిగి ఎమ్మెల్యే,వికారాబాద్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. పూడూరు మండలం పరిధిలోని కంకల్,లాల్‌పహాడ్ ఆర్‌అండ్‌బి బిటిరోడ్డు పున:నిర్మాణం కోసం రూ.15.26 కోట్ల నిధులు మంజూరి అయి నిర్మాణపు పనులు చేపట్టిన సందర్భంగా శనివారం బిటిరోడ్డుపనులు,కంకల్ వాగుపై నూ తనంగా నిర్మించిన వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంకల్,లాల్‌పహాడ్‌ఆర్‌అండ్‌బి బిటిరోడ్డు నిర్మాణపు పను లు పూర్తి అయితే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి,ఆనందం,ప్రధాన కార్యదర్శి పెంటయ్య, మాజీ సర్పంచ్ ఎన్కెపల్లి రాములు,నాయకులు వీరేష్,అబ్జల్ పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

**చౌడపూర్ మార్చి2,ప్రభాతవార్త :** కొన్నేళ్లుగా ధరణి సమస్యల పరిష్కారం కోసం వేచి చూస్తున్న రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చౌడపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో,తహసీల్దార్ ప్రబులు ఆధ్వర్యంలో ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ ప్రబులు మాట్లాడుతూ...పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని,ముందు దరఖాస్తు చేసుకున్న 186 దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి,సమస్యల పరిష్కారం కొరకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దర ఖాస్తు లు చేసుకున్న రైతులు తహసీల్దార్, కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని అన్నారు. సమావేశంలో ఎస్ఏ వెంకటగిరి,ఆర్ఐ లింగప్ప,కార్యాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

### పలు అంశాలలో అవగాహన కల్పించనుంది

శామిర్‌పేట మార్చి2,ప్రభాతవార్త : ప్రముఖ నాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లవ్‌ఆల్ ఇనిషియేటివ్‌ను ప్రారంభించడం ద్వారా సమ్మిళిత దేశాన్ని నిర్మించడం పట్ల తన నిబద్ధతను చాటి చెప్పింది. ఆహారపు అలవాట్లు,ఇతర అంశాలలో అవగాహన కల్పిస్తూ కంపెనీ శ్రమిస్తున్నట్లు వెల్లడించింది.

## అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడిగా సురేష్


మండలాధ్యక్షునిగా నియామక పత్రాన్ని అందిస్తున్నద దృశ్యం

**చిన్నశంకరంపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షునిగా సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తిగల రామచంద్రం శనివారం తెలిపారు. ఉపాధ్యక్షునిగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బిక్షపతిలను నియమించారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు నర్సింలు, మురళి, స్వామి, నాంపల్లి, సుధాకర్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం దృశ్యం

**పటాన్‌చెరు,మార్చి 2,ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్‌లోని వినాయక నగర్ కాలని వద్ద యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ నోటిఫికేషన్‌పై హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర సెక్రటరీ పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఇంచార్జి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం యువతను మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామిలలో నాలుగు నేరవెర్చడం చాలా సంతోషకరమన్నారు. ఇంకా రానున్న రోజులలో మరెన్నో ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎందరో నిరుద్యోగులకు సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## రెండవ వార్డుల్లో పరిశుభ్రత పనులు పరిశీలించిన కౌన్సిలర్


నర్సాపూర్ మున్సిఫాలిటీ పరిదిలోని రెండవ వార్డుల్లో పరిశుభ్రత పనులు పరిశీలిస్తున్న కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్ తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 2 .ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని 2 వ వార్డులో పరిశుభ్రత పనులు ఆ వార్డు కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్ అ ర్వర్యంలో వేగంగా సాగుతున్నాయి. ఈ వార్డులో గల ఇండ్ల మధ్యలో నున్న పిచ్చిమొక్కలు విరివిగా పేరిగినందున ఈ పిచ్చిమొక్కలను తొలిగించి పరిసరాలన్ని పరిశుభ్రం చేయించారు ఈసందర్భంగా కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్ ఈ పరుశుభ్రత పనులను పరిశీలించారు. ఈమేరకు వార్డులో ఎటువంటి చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని మున్సిఫల్ సిబ్బందికి సూచించారు. అంతేగాక మురికి కాలువ పరిశుభత తో పాటు పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని సక్షంలో అనారోగ్యలు దరి చేరుతాయని అన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు పరిశరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి శుభ్రత కూడ ఎంతోఅవపరమని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు


మెగా డిఎస్సీ నోట్టిపికేషన్ ప్రకటన పై హర్షం వ్యక్తం చేస్తున్న నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు

**నర్సాపూర్ ,మార్చి 2.ప్రభాతవార్త:**
తెలంగాణా ప్రభుత్వం మెగా డిఎస్సీ నోట్టిఫికేషన్ ప్రకటించడం పట్ల నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చార్ల సందీప్ అధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెగా డిఎస్సీ నోటిపికేషన్ ప్రకటించినందులకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మన్నె శ్రీనివాస్, నర్సింహ్మాచారి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ .25వేల ఆర్థిక సాయం

**రామాయంపేట, మార్చి 2, ప్రభాతవార్త ః**
ఎన్నికల్లో చాలామంది నాయకులు వివిధ రకాల హామీలు ఇస్తుంటారు. అయితే ఎన్నికలయ్యాక కొంతమంది మరిచిపోతారు. కొంతమంది ప్రజాప్రతినిధులు గుర్తుపెట్టుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తుంటారు. సరిగ్గా అదే కోవలో మాటతప్పని మైనంపల్లి...గా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే... ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో బాగంగా రామాయంపేట మండలం వెంకటాపూర్.ఆర్ గ్రామానికి చెందిన రాచపల్లి లక్ష్మి కూతురు పెళ్లికి ఏదైనా సహాయం చేస్తానని తెలిపారు. అందులో భాగంగా రామాయంపేట మండల ఆర్.వెంకటాపూర్ గ్రామనికి చెందిన రాచపల్లి రాజయ్య గత 15 సంవత్సరాల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. అతని భార్య కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంది. ఆమె చిన్న కూతురు రాచపల్లి మనీషా వివాహం ఆదివారం నాడు ఉంది. ఈ విషయం గ్రామానికి చెందిన వెంకుగారి శ్రీధర్‌రెడ్డి ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయొక్క కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం 25వేల రూపాయలు పెండ్లి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. హనుమంతరావు ఆర్థిక సహాయం చేయడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయంలో హనుమంతన్నకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, మంగళ కిషన్, ఎంఎస్ఎస్ఓ సభ్యులు పండు, సందీప్‌రెడ్డి, కేదారి వివేక్, సంపత్, చీకోటి శ్యామ్, ఆదిత్య, అజయ్, అభిరామ్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 4న ఈఎంటీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ

**పాపన్నపేట,మార్చి 2,ప్రభాతవార్త:**
ఈ నెల 4న ఈఎంటీ ఉద్యోగాలకు సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా ప్రోగ్రాం మెనేజర్ జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ (బిజెడ్సి), బీఎస్సీ నర్సింగ్, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ, డీఎంఎల్ తదితర అర్హత కలిగిన వారు ఉదయం 10 నుండ 3 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హజరు కావాలని సూచించారు.

